# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 16 సంచిక : 053 బుధవారం 02-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546


## జలియన్ వాలా బాగ్‌ను తలపించిన పరకాల మారణ హోమం

### పరకాలలో రజాకార్ల కాల్పులకు 78 ఏళ్ళు




దేశమంతా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే, తెలంగాణ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతోన్న సమయమది. బానిస బతుకులతో తెలంగాణ ప్రజల రక్తం ఉడికిపోయిన కాలమది. తెలంగాణ సాయుధ పోరాటంగా మొదలైన పోరు బాట, చాకలి ఐలమ్మతో మొదలైన తిరుగుబాటు, పేద రైతులు భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరులో ఎందరో బలైన సందర్భమది. స్వాతంత్ర్యం వచ్చాక హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం చేసే క్రమంలో ఎన్నో ఘటనలు జరిగిన నేపథ్యమది. 76 ఏళ్ళ క్రితం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ, దేశ సాధికారికతను, సార్వభౌమాధికారికతను ప్రకటించే చర్యగా జాతీయ పతాకాన్ని ఎగుర వేసే క్రమంలో రజాకార్ల కాల్పులకు పోరాట యోధులు బలైన దుర్ఘటన అది.

1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చాక, నిజాం రాజ్యంలోనూ జాతీయ పతాకం ఎగురవేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. వాటిని అణగ దొక్కేందుకు రజాకార్లు ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వాళ్ల వీరోచిత పోరాటానికి నిలువెత్తు నిదర్శనం వరంగల్ జిల్లా పరకాలలో రజాకార్లు జరిపిన మారణ హోమం. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించేలా, పరకాలలో జరిగిన మారణ హోమం, పోరుగడ్డ మీద పరకాల వీరులు చిందించిన నెత్తుటి జ్ఞాపకం. భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చింది.. కానీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం, రజాకార్ల పాలనలోనే ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో తిరుగుబాటు మొదలైంది. 1945-46 ... తెలంగాణ ప్రాంతంలో సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న కాలం అది. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, భూమి కోసం దొరలపైన కమ్యూ నిస్టులు, కాంగ్రెస్ నేతల అధ్వర్యంలో పోరు తీవ్ర స్థాయిలో జరుగుతోంది.

నిజాం తన అధికారం చేజారుతోందని భావించి, ప్రైవేటు సైన్యమైన రజాకార్లను ఖాసిం రిజ్వీ నాయకత్వంలో నియమించారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ గ్రామాల్లోని ప్రజలు సాయుధ పోరు బాట పట్టారు. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న పరకాలలో జాతీయ పతాకం ఎగుర వేయలని నిర్ణయించారు. పోలీసులు వరంగల్ జిల్లాలో అన్ని సమావేశాలను నిషేధించారు. సెప్టెంబర్ 2న జాతీయ పతాకం ఎగుర వేసేందుకు సమీప గ్రామాల నుండి 1,500 మందికి పైగా ప్రజలు వచ్చారు. వందల సంఖ్యలో జనాలు పరకాల లోని చాపల బండ చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన రజాకార్లు కత్తులు, బరిసెలు, తల్వార్లతో ఉద్యమకారులను వెంబడించి విచక్షణా రహితంగా నరికివేశారు. రజాకార్ల కాల్పుల్లో అక్కడికక్కడే 15 మంది మృతి చెందారు. 22మంది అసువులు బాసారు. వేలాదిమంది క్షత గాత్రులయ్యారు. రాత్రికి రాత్రి రజాకార్లు ఇళ్లలోకి చొరబడ్డారు. ఆడవారిపై అత్యాచారాలు చేశారు. అంతే కాదు పరకాలకు దగ్గరలోనే ఉన్న రంగాపూరు గ్రామంలో జెండా ఎగురవేసే ప్రయత్నం చేసిన ముగ్గురిని చెట్టుకు కట్టేసి కాల్చేశారు. బెహరాన్ పల్లిలో కూడా రజకార్లు మారణకాండ సృష్టించారు. ఉద్యమ కారులు ఆకుతోట మల్లయ్య, వడ్డెపల్లి వీరయ్య, రాజా మహ్మద్‌లను రంగాపురంలో చెట్టుకు కట్టి ఊచకోత కోసి కాల్చి చంపేశారు. నాటి రజాకార్ల దురాఘాతానికి వందలాదిమంది చనిపోయారని ప్రచారంలో ఉన్నా.. 96 మంది చనిపోయినట్టు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. 1947, సెప్టెంబర్ 2న జరిగిన ఈ దురాగతం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. నిజాం నిరంకుశపాలన కూల్చి వేయడానికి నాంది పలికింది. 1948 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో, సెప్టెంబర్ 17న నిజాం సైన్యం లొంగిపోవడంతో ముగిసింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పరకాల ఘటనను దక్షిణాది జలియన్ వాలాబాగ్‌గా వర్ణించారు. మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన తల్లి చెన్నమనేని చంద్రమ్మ జ్ఞాపకార్థంగా పరకాలలో 1998లో పరకాలలో అమరధామం పేరిట ఓ నిర్మాణం చేపట్టారు. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించే పరకాల నెత్తుటి జ్ఞాపకమే అమరధామం. దాన్ని బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఆవిష్కరించారు. ఏటా అమరధామం వద్ద స్థానిక ప్రజలు అమరవీరులకు నివాళులు అర్పిస్తారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

## బీజేపీ కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనం.. రాహుల్ గాంధీ పై అక్రమ ఎఫ్ఐఆర్

### తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రాహుల్ గాంధీ పై నమోదు చేసిన అక్రమ ఎఫ్ఐఆర్ ను వెంటనే ఉప సంహరించు కోవాలి. హల్ద్వానీ లో శుద్ధీకరణ పేరుతో దళితులను అవమా నించిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఒక దళితుడు కూర్చున్న చోటును శుద్ధి చేస్తామనే నీచమైన బీజేపీ మనస్తత్వానికి వ్యతిరేకంగా నిలబడి, న్యాయం కోసం గొంతెత్తిన మన నాయకులు రాహుల్ గాంధీ గొంతు నొక్కా లని చూస్తున్న బీజేపీ కుట్రను తిప్పికొట్టాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపునిచ్చారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పై నమోదు చేసిన అక్రమ ఎఫ్ ఐ ఆర్ ను ఖండిస్తూ, ఉత్తరాఖండ్ లో బీజేపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ నుండి నిరసన ప్రదర్శన చేస్తూ ర్యాలీగా వెళ్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో గాంధీభవన్ ఎదురుగా శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ మన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే హల్ద్వానీలో ఒక బహిరంగ సభలో పాల్గొన్నారు. ఆయన కూర్చున్న ప్రదేశాన్ని బీజేపీ- ఆర్ఎస్ఎస్ నాయకులు గంగాజలంతో శుద్ధి చేశారు. ఇది సిగ్గుమాలిన చర్య! ఒక దళితుడు కూర్చుంటే ఆ ప్రదేశం అపవిత్రం అవుతుందా? ఇదేనా మీ హిందుత్వం? ఇదేనా మీ సంస్కారం? ఇది ఖర్గే ని అవమానించడం కాదు, భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని అవమానించడం. దీనిని మా నాయకుడు రాహుల్ గాంధీ ధైర్యంగా ప్రశ్నించారు. నిందితులపై చర్య తీసుకోండి అని డిమాండ్ చేశారు. మరి ఉత్తరాఖండ్ లోని బీజేపీ ప్రభుత్వం ఏం చేసింది? నిందితులపై చర్య తీసుకోకుండా, న్యాయం కోసం మాట్లాడిన రాహుల్ గాంధీ గారిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇది ప్రజాస్వామ్యమా? ఇది నియంతృత్వం కాదా?

రాహుల్ గాంధీ కులగణన జరగాలని అడిగినప్పుడు కేసు, మా మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అడిగినప్పుడు కేసు, ఈ దేశ సంపదను దోచుకుం టున్న అదానీ గురించి ప్రశ్నించినప్పుడు కేసు! ఎందుకు? ఎందుకంటే ఆయన భయపడడు! ఆయన ఈ దేశ రాజ్యాంగం కోసం, మన ఆత్మగౌరవం కోసం నిక్కచ్చిగా నిలబడుతున్నాడు.. అందుకే మీకు ఆయనంటే భయం! ఈ రోజు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ అంటే, రేపు మనందరిపై ఎఫ్ఐఆర్. మనం భయపడాలని బీజేపీ అను కుంటోంది. కానీ మనము భయపడం. మనం మహిళా కాంగ్రెస్ మరియు ఇందిరా గాంధీ వారసులం. మనం పోరాడుతానే ఉంటాం.

రాహుల్ గాంధీ గారిపై నమోదు చేసిన అక్రమ ఎఫ్ఐఆర్ ను వెంటనే ఉపసంహరించు కోవాలి మరియు హల్ద్వానీలో శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ నిరసన ఇక్కడితో ఆగదు! ఇది ఆరంభం మాత్రమే! మా నాయకుడు రాహుల్ గాంధీ మాకు ఒకటే మాట చెప్పారు – “దరో మత్ – భయపడకు!” అని! అవును, మేము భయపడము! ఈ రాజ్యాంగం కోసం, ఈ దళితుల కోసం, మా మహిళల ఆత్మ గౌరవం కోసం చివరి శ్వాస వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు.

## ఏసీపీ జితేందర్ రెడ్డి పదవీ విరమణ వేడుకకు హాజరైన.. నాయిని నీలిమ రెడ్డి..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ పిస్తా హౌస్ బాంక్వెట్ హాల్‌లో నిర్వహిం చిన ఏసీపీ జితేందర్ రెడ్డి పదవీ విరమణ వేడు కకు వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఏసీపీ జితేందర్ రెడ్డిని కలిసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయన అందించిన సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, సన్నిహి తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన.. ఏ ఒక్క హామీని అమలుపరచని.. కాంగ్రెస్ను నిలదీస్తాం : పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం



సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఎన్నికల ప్రచారంలో 420 హామీలు, 6 గ్యారంటీలు ఇచ్చి అదికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి 1000 రోజులు ఐనా ఏ ఒక్క హామీ నిరవేర్చలేదు అని, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం కాంగ్రెస్ పాలనపై నిప్పులు చేరిగారు. బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుండి 9 వ తేదీ వరకు 420 హామీలను అమలు గురించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలతో పాటు చెప్పని అనేక పథకాలను అమలు చేశాం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినప్పటికీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆయన విమర్శించారు.

నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుడు వెనకాల ఉండి అనేక భూ కబ్జాలు జరిపిస్తున్నాడు అని ఆరోపించారు. నాకు సంస్కారం ఉంది, లేకుంటే మీలాగా అనేక బూతులు మాట్లాడతాం.

కాజీపేట వైఎస్సార్ నగర్లో గుడిసెలు లేకుండా చేయడం అభివృద్ధా?...మైనారిటీల షాది ఖానా నిర్మాణం కోసం కేటా యించిన స్థలాన్ని తీసుకు న్నారు...హరీశ్ రావు పాలిటె క్నిక్ కాలేజీ విద్యార్థులకు మద్దతు తెలపడానికి వెళ్ళడానికి, వెళ్తుంటే అక్రమంగా అరెస్ట్ చేపించావు. కాంగ్రెస్ పై ప్రజలకు విసుగు వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చు వరకు పోరాడుతాం..రేవంత్ రెడ్డి దగ్గర అని చెప్తావు కదా ,జీవో నెంబర్ 97న రద్దు చేపించు, అని, ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి కి సవాల్ చేశారు.


## గౌడ కమ్యూనిటీ హాల్ కొరకు మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం ఇచ్చిన మంథని గౌడ సంఘం..

టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

హైదరాబాద్ లోని మంత్రి శ్రీధర్ బాబు క్యాంప్ ఆఫీసు లో మంగళవారం మంథని గౌడ సంఘం పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకం గా కలిసి గౌడ కమ్యూనిటీ హాల్ మరియు దేవాలయం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రం సమర్పించారు. దానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సాను కూలంగా స్పందించారు. గౌడ సంఘం పాలకవర్గ సభ్యులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రేణుక ఎల్లమ్మ చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని గౌడ్ సంఘం అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అవార్డు గ్రహీత చీర భరత్ కుమార్‌కు సన్మానం..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరం 40 వ డివిజన్ లోని ఉరుసు ప్రాంతానికి చెందిన చీర భరత్ కుమార్ సామాజిక సేవలో మరియు జర్నలిజంలో సేవలు అందించినందుకు ప్రపంచ జానపద దినోత్సవం రోజున మదర్ తెరిసా అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కురుమ కుల నాయకులు మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం నాయకులు చీర అశోక్ నరిగే శ్రీను మాట్లాడుతూ భరత్ కుమార్ కురుమ కుల అభివృద్ధి కొరకు కృషి చేయాలని కురుమలు రాజకీయంగా అభివృద్ధి చెందాలని వారు తెలిపారు మండల నరసింహ రాములు మాట్లాడుతూ ఎనలేని సేవలు అందిస్తూ ఈ అవార్డు ను అనుకున్నందుకు అభినందనలు తెలిపారు మీరు ముందు ముందు జాతీయస్థాయి అవార్డు లకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు నరిగే శ్రీను వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్లు మండల నరసింహ రాములు అన్న రాజు బండారి అరవింద్ దయ్యాల వీరేశం తదితరులు పాల్గొని భరత్ కుమార్ ను సన్మానించారు..






శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆల్ఫోర్స్‌లో నిర్వహణ...

# ఉద్యోగులకు పదవి విరమణ సహజం

## రామచంద్ర రెడ్డి రమాదేవి దంపతులను సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది అధ్యాపకులే అని అలాంటి ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్ల రామచంద్ర రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నల్ల రామచంద్రారెడ్డి రమాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు..

ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యాపకులు నిత్యం విద్యార్థుల వలె వ్యవహరిస్తూ విద్యార్థుల చక్కటి జీవితానికి బంగారు బాటలు వేస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతూ వారు అనుకున్న స్థాయికి చేరుకునేలా విద్యాబోధన చేస్తూ వారిని చక్కటి స్థాయికి చేరుకునేలా విద్య బోధన చేస్తూ సహకరిస్తారని అన్నారు. నిబద్ధత కలిగిన ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి పదవి విరమణ పొందడం బాధాకరమే అయిన ఉద్యోగులకు విరమణ తప్పదని అన్నారు.త్వరలో సుల్తానాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు అని, ప్రిన్సిపాల్ గా తిరిగి రాంచంద్రారెడ్డి కి అవకాశం ఉంటే తప్పకుండా ముఖ్యమంత్రితో చర్చించి అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు. విద్యతోపాటు క్రీడ రంగాలలో ప్రాముఖ్యతను ఇస్తూ వారికి జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించేలా గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు.

సుల్తానాబాద్ లో విద్యాబోధన చేసిన అనేకమంది నేడు వివిధ హోదాలలో ఉన్నారని క్రీడాకారులు గా ఉద్యోగులు గా రాజకీయ రంగాలలో స్థిరపడ్డారని అలాంటి చక్కటి ప్రాముఖ్యత ఉన్న కళాశాల సుల్తానాబాద్ కళాశాల అని వివరించారు. ఈ కళాశాలలో తాను విద్య బోధన చేశానని విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి రమాదేవి ల ను కార్యక్రమానికి హాజరైన అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిఐఓ కల్పన, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, కరీంనగర్ టిఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత తోపాటు రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు వివిధ జిల్లాల నుండి వచ్చిన కళాశాల ప్రిన్సిపాల్, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

హౌజగిత్యాలజిల్లా మెట్‌పల్లిహౌరోజు రోజుకి వికృత రూపం దాలుస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారుహౌహౌ మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవాది చాప కిషోర్ సంతాప సభలో ఆమె పాల్గొన్నారు. ఆయన ఫోటోకి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ తో న్యాయవాది మృతి చెందడం దిగ్భ్రాంతి కలిగించిందని ఆవేదన వ్యక్తం చేసారుహౌహౌక్యాన్సర్ వచ్చాక పోరాటం కన్నా ముందు జాగ్రత్త తీసుకోవడం వల్ల ఇలాంటి బాధాకరమైన వార్తల్ని వినాల్సిన అవసరం రాదన్నారుహౌహౌముందస్తుగా క్యాన్సర్ పరీక్షలు చేసుకోవడం ఉత్తమం అని సూచించారు అనంతరం న్యాయవాదులు రెండు నిముషాలు మౌనం పాటించారుహౌహౌన్యాయవాది మృతికి సంతాప సూచకంగా సోమవారం మరియు మంగళవారం వారి విధులకు దూరంగా ఉన్నారు ఈ కార్యక్రమం లో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి దయ్యా రాజారాం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# చిన్న ఓదాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూల పంపిణీ

## రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మంగళవారం యూనిఫామ్‌లో భాగంగా ఉచితంగా షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా ఉదయం అల్పాహారం (టిఫిన్) అందించడం, నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ నాగుల శారద రాజయ్య, ఉప సర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బీ. శారద, ఉపాధ్యాయురాలు టీ. జ్యోతి, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## ట్రాఫిక్ ఏసిపి..సత్యనారాయణ



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హన్మకొండ పట్టణంలోని హంటర్ రోడ్డులో అదాల జంక్షన్ నుండి నీలిమ జంక్షన్ వరకు గల ప్రాంతంలో అనేక పాఠశాలలు మరియు కళాశా లలు ఉన్నాయి. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్న నేపథ్యంలో వారి సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని, అలాగే ఈ ప్రాంతంలో తరచూ జరుగు తున్న రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్, పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, అలాగే ఆర్ అండ్ బి శాఖ అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలిం చారు.

పరిశీలన అనంతరం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగు పరచడం మరియు రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం న్యూ సైన్స్ కాలేజ్‌కు కొంత దూరం తర్వాత ఉన్న మీడియన్ కటింగ్‌ను ఈ నెల 4వ తారీఖు నుండి తాత్కాలి కంగా,ప్రయోగాత్మక ప్రాతిపది కన మూసివేయడం జరుగు తుంది.కావున,ట్రై ప్రజలు మరియు వాహనదారులు ఈ మార్పును గమనించి ట్రాఫిక్ పోలీసు అధికారులకు సహక రించాలని విజ్ఞప్తి చేయడ మైనది.ప్రజలందరూ ఎల్లప్పు డూ ట్రాఫిక్ నియమ నిబంధన లను పాటిస్తూ, రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగ ల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారా యణ విజ్ఞప్తి చేశారు..

# కొడిచర్ల గ్రామానికి చెందిన కురుమ చిన్న గంగారం పురుగుల మందు తాగి మృతి..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పొతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కోడి చర్ల గ్రామం లో మంగళవారం రోజున కురుమ చిన్న గంగారం అనే వ్యక్తి వయస్సు 56 సంవత్సరాలు ఆస్తమా ఆరోగ్య సమస్యల బాధ భరించలేక ఉదయం 6:00 సమయంలో తన పొలానికి వెళ్లి అక్కడ గుర్తు తెలియని పురుగుల మందు త్రాగాడు. దాన్ని గమనించిన పక్క పొలం వాళ్ళు వెంటనే చిన్న గంగారం ఇంటి వాళ్లకు తెలియజేశారు చిన్న గంగారం ఇంటి వాళ్ళు వెంటనే స్పందించి అతని బోధన్ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా మారిందని నిజామాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అతడు అక్కడ మరణించాడు చిన్న గంగారం కుమారుడు కోటగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు

# రాహుల్ గాంధీని ప్రధాని చేయాలంటే గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి..

## మాజీ ఉప ముఖ్యమంత్రి.. స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు కొంచెం అయినా తెలంగాణ పౌరుషం ఉంటే కవిత చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలి.లక్షల కోట్ల అవినీతికి పాల్పడి వాళ్ళు ఈ రోజు సిగ్గులేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన చేస్తాం అంటున్నారు.అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా సంపాదించిన డబ్బు ఇంకా లెక్కపెడుతున్నారని కల్వ కుంట్ల కవిత ఆరోపిస్తుందని, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు సిగ్గు ఉంటే, తెలంగాణ పౌరుషం ఉంటే కవిత ఆరోపణలకు సమాధానం చెప్పి నిరసనలు చేయాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు.జఫర్ గడ్ మండలం తిమ్మంపేటలోని రేణుక ఫంక్షన్ హాల్లో నిర్వ హించిన జఫర్ గడ్ మండల, గ్రామ, అనుబంధ కమిటీల పరిచయ కార్యక్రమం మరియు మండల విస్తృత స్థాయి సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ 1000రోజుల పాలనపై బిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్ర మాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనలు చేపట్టే ముందు బిఆర్ఎస్ పై కల్వకుంట్ల కవిత తీవ్రమైన ఆరోపణలు చేస్తుం దని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా సంపాదించిన డబ్బు ఇంకా లెక్కపెడుతున్నారని, కాళేశ్వ రం కుంగిపోవడానికి హరీష్ రావు అవినీతే కారణం అని ఆరోపిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో లక్షల కోట్ల అవినీతికి పాల్పడి ఫామ్ హౌస్ లు, ప్యాలెస్ లు కట్టుకున్నారని ఆరోపించారు.ఇవాళ అధికారం కోల్పోయామనే అక్కసుతో వాళ్ళ తప్పులను కప్పిపుచ్చు కోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎందుకు నిరసనలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కళను చేసినందుకా....? సన్న బియ్యంతో పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెడు తున్నందుకా.? వ్యవసాయంతో పాటు ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నం దుకా....? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నం దుకా.... కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇస్తున్నందుకా.? ఋణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు బోనస్ ఇస్తున్నం దుకా.? దేనికి నిరసనలు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కలరాసే ప్రయత్నం చేస్తుందని ఆరోపిం చారు. మన హక్కులను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కాపాడబడుతాయని వెల్లడిం చారు. అందుకోసం ఈ రోజు నుండే కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపుని చ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలంటే గ్రామ స్థాయి నుండి పార్టీని బలో పేతం చేయాలని సూచించారు. పార్టీలో కొత్త పాత అనే విభేదాలు పక్కన పెట్టి అందరూ ఒకే కుటుంబ సభ్యులుగా కలిసి పని చేద్దామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని అందు లోకి కొత్త నీరు వస్తూనే ఉంటుంది పాత నీరు పోతూనే ఉంటుందని ఏదేమైనా సము ద్రం నిలకడగానే ఉంటుందని తెలిపారు. కొత్తగా ఎంపికైన మండల గ్రామ పార్టీ అధ్య క్షులు, సర్పంచులు అందరిని కలుపుకొని పోవాలని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీకి కావా ల్సింది క్రమశిక్షణతో ప్రజల కోసం, పార్టీ కోసం పని చేసే వారు కలవాలని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా పార్టీ బలోపేతం కోసం ఇతర పార్టీల నాయకులను ఆహ్వానిస్తుందని, గౌరవిస్తుందని అన్నారు. అలాంటిది అధికారంలోకి రావాలనుకుంటున్న మనం కూడా ప్రజలలో పట్టున్న వారిని, పార్టీ కోసం పని చేసే వారిని ఆహ్వానించాలని తెలిపారు. నేనే గొప్ప నేనే సీనియర్ అనే అహంభావాన్ని పక్కన పెట్టాలని చెప్పారు.

2029 ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురా వేయడమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు. అందుకు కట్టుబడి ప్రతి నిత్యం కృషి చేస్తున్నాని అదే విధంగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని సూచించారు. అలా పని చేసినప్పుడే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు రెండవ సారి ముఖ్యమంత్రి అవుతారని కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికా రంలోకి వస్తుందని వెల్లడించా రు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, పార్టీపై ప్రతిపక్షాలు చేసే విమర్శలను గట్టిగా తిప్పికొట్టాలని అన్నా రు. జఫర్ గడ్ మండలంలో ప్రతీ గ్రామంలో కోటి రూపాయల నుండి 5కోట్ల వరకు అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని సూచించారు.

# అక్రమ నిర్మాణలను కూల్చివేస్తున్న మెట్‌పల్లి మున్సిపల్ అధికారులు..





**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోమంగళవారం ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లను కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టణంలోని 8 వార్డులో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టారు అంటూ నోటీసులు ఇవ్వకుండానే ఇంటి నిర్మాణం కొలుస్తున్నారని మహిళా ఆందోళన వ్యక్తం చేశారు మెట్‌పల్లి మున్సిపల్ అధికారులుహౌహౌఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇల్లు కూల్చివేస్తున్నారని మాకు పెంట్ హౌస్ కు పర్మిషన్ ఉంది అయినా అన్యాయంగా కుల కొడుతున్నారుహౌహౌఅని ఇంటి యజమాని జగ్గుల లావణ్యహౌహౌఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. ముందస్తు సమాచారం లేకుండానే పోలీసుల తో జెసిబి లతో వచ్చి ఇంటి నిర్మాణాన్ని కూల్ చేస్తున్నారని అన్నారు..

గతంలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన తనపై కక్ష పెట్టుకుని తన ఇంటిని కులుస్తున్నారని బాధితురాలు కన్నీటి పర్యంతామయ్యారు కోర్టు పరిధిలో విచారణ కోట్ల సాగుతుండగా ఇంటి నిర్మాణాన్ని ఎలా కొలుస్తారు అని బాధితురాలు తప్పుపట్టారు మరియు స్థానిక వ్యవసాయ మార్కెట్ ముందుగా నిర్మాణంలో ఉన్న పెంట హౌస్ కూల్చివేతను కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా ఇంటి యజమాని టాక్స్ కడుతున్నామని పర్మిషన్ తీసుకున్నమని తెలిపారు వెల్లుల్ల రోడ్డులో మరియొక నిర్మిస్తున్న బేస్మెంట్ లెవెల్ ను తొలగించారు అక్రమ కట్టడాల కూల్చివేత పై మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా పలు అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు ఉన్నాయని జిల్లా యంత్రాంగం సూచనల మేరకు ఆర్డిఓ స్థాయి అధికారులతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం పోలీస్ విభాగం తో సమీక్షించి అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని ముందస్తు సమాచారం ఇచ్చిన తర్వాతనే అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల మున్సిపల్ ఆదాయానికి గండిపడుతుందని అన్నారు.


# ఎత్తొండ పీఏసీఎస్‌కు నూతన కమిటీ ఎన్నిక పూర్వవైభవం..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి కోటగిరి**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తొండ గ్రామంలో మంగళవారం రోజున పిఎసిఎస్ నామినేటెడ్ కమిటీని ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షుడిగా కొత్త సోమశేఖర రావును నియమించారు సంఘం పరిధిలోని ఐదు గ్రామాల రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు ఎత్తొండ ఒకప్పుడు జిల్లాలోనే ఆదర్శంగా నిలిచిన ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ తిరిగి పూర్వవైభవాన్ని సంతరించుకుంటోంది. గత కొన్నేళ్లుగా నిర్వీర్యంగా మారి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంఘం నూతన పాలకవర్గం చర్యలతో లాభాల బాట పడతదని రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది ఒక దశలో రూ కోటికి పైగా నష్టాల్లో ఉన్న సంఘం, నేడు రైతులకు అండగా నిలుస్తోంది గతంలో రైతులు విత్తనాలు ఎరువుల కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చేది ఇప్పుడు పరిస్థితి మారింది మార్పుకు కారణాలు రుణ వసూళ్లు 95% బకాయి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో వసూళ్లు 95 శాతానికి చేరాయి ఎరువుల విక్రయం ఈ సీజన్‌లోనే రూ. 50 లక్షలకు పైగా ఎరువులు, విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందించారు నూతన భవనం శిథిలావస్థకు చేరిన సంఘ భవనాన్ని రూ. 20 లక్షలతో ఆధునీకరించారు. డిజిటల్ లావాదేవీలు ప్రారంభించారు ఈ సందర్భంగా సంఘ చైర్మన్ మాట్లాడుతూ "రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పాలన అందిస్తాం త్వరలోనే మినీ సూపర్ మార్కెట్, రైతు సేవా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు పీఏసీఎస్ పూర్వవైభవం సంతరించుకోవడంతో ఎత్తొండ చుట్టుపక్కల 10 గ్రామాల రైతులకు మేలు జరగనుంది. అభిప్రాయ పడ్డారు ఈ కార్యక్రమంలో ఎత్తొండ , ఎత్తోండ క్యాంప్, యాద్గార్ పూర్, వల్లభాపూర్, సిద్దాపూర్, గ్రామాల రైతులు పాల్గొన్నారు

# విన్నంతలో ఎన్ని వింతలో..



సంగీతం కాలక్షేపానికి సాధనం కాదు. శ్రావ్యమైన సంగీతం ఓ థెరపీ. మనసును ప్రశాంతంగా ఉంచే సాధనం ఇది. సంగీతానికి రోగాలను నయం చేసే శక్తి ఉందని పలు పరిశోధనల్లో తేలింది. చక్కటి పాటలు, మ్యూజిక్ వినడం వల్ల రక్త ప్రసరణ సజావుగా సాగుతుందనీ, ఊపిరితిత్తులు లయబద్ధంగా పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అమృతగానం వింటూ ఆదమరిస్తే.. మానసిక ఆందోళనలు తోకముడుస్తాయని అంటున్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనానికి సంగీతాన్ని మించిన మార్గం లేదు. అయితే, మానసిక ఒత్తిడికి గురైనప్పుడు పాటలు కాకుండా.. వాద్య సంగీతం వింటే మరింత మేలు కలుగుతుందట. ఉదయం కోడి కూసే వేళకు తోడిరాగం ఆస్వాదించండి.. తక్షణ ఉపశమనం లభించడం ఖాయం.

పాటలు వింటూ వ్యాయామం చేయడం వల్ల ఎక్కువ ఫలితం లభిస్తుంది. బరువు తగ్గాలని భావించేవారు సంగీతం వింటూ వ్యాయామం చేస్తే ఫలితాలు బాగుంటాయట. మనలో మరింత ఉత్సాహం పెరుగుతుంది. మానసికంగా, శారీరకంగా కూడా ఉల్లాసంగా ఉండవచ్చు. ఒళ్లు నొప్పులు తగ్గించడంలోనూ సంగీతం గుణం చూపిస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అందుకే కొందరికి సర్జరీ సమయంలో, ఆ తర్వాత కూడా మంచి సంగీతం వినమని డాక్టర్లు చెబుతారు. గాయాలపాలైనప్పుడు రోజూ సంగీతం వినడం వల్ల నొప్పి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. పిల్లల మెదడు ఎదుగుదలకూ సంగీతం తోడ్పడుతుంది. జోల పాటలు, రైమ్స్ వంటివి పిల్లల్లో ఐక్యూ స్థాయిని పెంచుతాయి. పాటలు వింటూ పెరిగే పిల్లలు, మిగతా వారితో పోల్చితే మరిన్ని తెలివితేటలు కలిగి ఉంటారని వైద్యులు చెబుతున్నారు. మహిళలు గర్భంతో ఉన్నప్పుడు మంచి సంగీతం వినడం వల్ల వారి కడుపులోని బిడ్డ కదలికల్లో మార్పు వస్తుందట. నెలలు నిండకుండా పుట్టిన పిల్లల్లోనూ ఆరోగ్యం మెరుగయ్యేందుకు సంగీతం సాయపడుతుంది. ఎన్నో మానసిక వ్యాధుల చికిత్సలో సంగీతం ఉపయోగపడుతుంది. అల్జీమర్స్ సమస్య ఉన్న వారు సంగీతం వింటే మతి మరుపును అధిగమించవచ్చు. ఆటిజంతో బాధపడుతున్న వారికి మ్యూజిక్ థెరపీ వల్ల వారి కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. డిప్రెషన్, ఆత్రుత, కోపం, భయం వంటి వాటిని తగ్గించే శక్తి సంగీతానికి ఉంది.

# కారంగా ఉంటుందని పచ్చిమిర్చిని పక్కన పెట్టేస్తున్నారా..

## ఈ లాభాలు తెలిస్తే ఇకపై అలా చేయరు..!



ఒకప్పుడు మన పూర్వీకులతోపాటు పెద్దలు కూడా పచ్చి మిర్చిని రోజూ తినేవారు. దీన్ని వారు తమ రోజువారి ఆహారంలో భాగం చేసుకునేవారు. చద్దన్నంలో పచ్చి మిర్చిని నంజుకుని తినేవారు. అయితే పచ్చి మిర్చి వల్ల కలిగే లాభాలు తెలిస్తే ఎవరైనా దీన్ని ఇష్టంగా తింటారు. ఒకప్పుడు మన పూర్వీకులు వీటిని రోజూ తినేవారు. అందుకనే వారు ఎంత వయస్సు వచ్చినా ఆరోగ్యంగా ఉండేవారు. ఈ క్రమంలోనే పచ్చి మిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిర్చి కారంగా ఉంటుందని చాలా మంది తినేందుకు ఆసక్తిని చూపించరు. కూరల్లో వచ్చినా పడేస్తుంటారు. కానీ పచ్చి మిర్చిలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

రోగ నిరోధక శక్తికి..: పచ్చి మిర్చిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్లలో కన్నా పచ్చి మిర్చిలోనే అధికంగా విటమిన్ సి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక పచ్చిమిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. పచ్చి మిర్చిలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీంతో కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు తగ్గిపోతాయి. వృద్ధాప్యంలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గేందుకు..: పచ్చి మిర్చిలో విటమిన్ బి6, బి9 అధికంగా ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చువుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఈ విటమిన్ల వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. నరాల బలహీన తగ్గుతుంది. మెడ, భుజాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎర్ర రక్త కణాలుఉత్పత్తి అవుతాయి. రక్తం పెరుగుతుంది. రక్తహీనత తగ్గుతుంది. పచ్చిమిర్చిలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

జీర్ణక్రియకు..: పచ్చిమిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది థర్మోజెనిక్ గుణాలను కలిగి ఉంటుంది. అంటే శరీర ఉష్ణోగ్రతను కాసేపు పెంచుతుందన్నమాట. దీంతో మెటబాలిజం పెరుగుతుంది. ఫలితంగా క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. కాబట్టి పచ్చి మిర్చిని తింటుంటే బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. పచ్చి మిర్చిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. పచ్చి మిర్చిని అధికంగా తింటే కడుపులో మంట వస్తుంది. కానీ మోతాదులో తింటే జీర్ణ క్రియకు సహాయ పడతాయి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తాయి. ఇలా పచ్చిమిర్చితో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అశ్వగంధ.. ఓ అద్భుతమైన మూలిక..

## ఇది అందించే ప్రయోజనాలు అమోఘం..

ఆయుర్వేదంలో అనేక రకాల మూలికలు ఉన్నాయి. అవి అనేక ఔషధ విలువలను కలిగి ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వాటిల్లో అశ్వగంధ కూడా ఒకటి. దీని పేరు మీరు వినే ఉంటారు. అశ్వగంధనే ఇండియన్ జిన్సెంగ్ అని, వింటర్ చెర్రీ అని కూడా పిలుస్తారు. ఇది మనకు మార్కెట్‌లో ఎక్కువగా పొడి రూపంలో లభిస్తుంది. అశ్వగంధకు చెందిన వేర్లను పొడిగా తయారు చేసి మనకు విక్రయిస్తారు. దీన్ని రాత్రి పూట పాలలో కలిపి తాగాల్సి ఉంటుంది. అశ్వగంధ చూర్ణాన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి అశ్వగంధకు ఉందని వారు అంటున్నారు. అశ్వగంధ మనకు అనేక అద్భుతమైన లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు. అశ్వగంధ ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నేటి తరుణంలో చాలా మంది నిత్యం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. అలాంటి వారు అశ్వగంధను వాడుతుంటే ప్రయోజనం ఉంటుంది. ఈ పొడిని తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. అశ్వగంధ పొడిని తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట దీన్ని తీసుకుంటే మరుసటి రోజు మొత్తం ఉత్సాహంగా ఉంటారు.

పురుషుల శృంగార సామర్థ్యానికి.. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు కండరాల నొప్పుల బారిన పడుతుంటారు. అలాంటి వారు అశ్వగంధ చూర్ణాన్ని పాలతో కలిపి తీసుకుంటే ఆయా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తిరిగి పనిచేసేందుకు కావల్సిన శక్తి శరీరానికి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అశ్వగంధను తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు



ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా శోషించుకుంటాయి. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం సైతం పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అశ్వగంధ పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది వారి జననావయవాలకు రక్త సరఫరా జరిగేలా చూస్తుంది. దీంతో శృంగారంపై ఆసక్తి పెరుగుతుంది. వీర్యం వృద్ధి చెందుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

మెదడు పనితీరుకు..: అశ్వగంధను తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పొడిని తీసుకుంటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి కూడా అశ్వగంధ మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అశ్వగంధ పొడి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇలా మనకు అశ్వగంధ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే దీన్ని తీసుకునే ముందు డాక్టర్ సలహాను పాటించాలి. కొందరికి ఇది పడకపోవచ్చు. కనుక డాక్టర్ సలహా మేరకు దీన్ని వాడుకుంటే మంచి ఫలితాలను రాబట్టవచ్చు.

# ఆరోగ్యంగా ఉన్నప్పుడే..



మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేసే దాన ధర్మాలే నిజమైనవి. మంచి పనులు చేయాలని భావించి దానికి కట్టుబడి ఉండాలి. తన శక్తి మేరకు దైవ మార్గంలో ధనాన్ని ఖర్చు పెట్టాలి, దానాలు చేయాలి. మంచి పనులు చేస్తూ చనిపోతే తగినంత పుణ్యఫలం వస్తుంది. అయితే జీవితమంతా మంచిపనులు, దానాలు చేయకుండా కేవలం ముసలితనంలో, మరణ దశలో చేయడం సత్ఫలితాలను ఇవ్వవు. అల్లాహ్‌ను విశ్వసించి, ఆయన మార్గంలో పోరాడటం, దానం చేయడం ఉత్తమమైన సత్కార్యం. పని రాని వాళ్లకు పనిచేసి పెట్టడం, పనిచేసే వాళ్లకు సాయపడటం కూడా పుణ్య ఫలితాన్ని కలిగించేవే. ప్రతి తస్బీహ్ పలుకు ఒక సత్కార్యమే. అల్లాహ్‌ను కీర్తించడం, మంచిని ఆదేశించడం కూడా మంచిపనులే. సాటివారిని నవ్వుతూ పలకరించే మంచి నడవడిక కూడా మంచిపనే. ఇతరులను మాటలతో కాని, చేతలతో కాని హింసించకుండా ఉండటం కూడా గొప్పపనే. అందరూ ప్రార్థనలు చేసే మసీదులను శుభ్రం చేయడం దైవానికి ఇష్టమైన మంచిపని. ఇతరుల కోసం, భావితరాల కోసం పండ్ల చెట్లను నాటడం ఎంతో పుణ్యకార్యం. కష్టపడి చేసిన సత్కార్యానికి పుణ్యఫలం ఎక్కువగా ఉంటుంది. మన దగ్గర ఉన్న గుక్కెడు మేకపాలతో ఇతరుల దాహార్తి తీర్చినా పుణ్యప్రదమే. మంచి మనసుతో ఒక్క ఖర్జూరపు ముక్క దానం చేసినా మనం నరకాగ్ని నుంచి తప్పుకోవచ్చు. భూతదయ కలిగి ఉండటం, నలుగురు నడిచే బాటను శుభ్రం చేయడం, నమాజు కోసం మసీదు వైపు వేసే అడుగులు, ఇతరుల తగాదా పరిష్కరించడమూ మంచిపనుల ఖాతాలోకే వస్తాయి.

## అందానికి సబ్జా సాయం!

సబ్జా గింజలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ముఖ్యంగా, వేసవిలో వేధించే వేడిని తగ్గిస్తాయి. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటికి పంపడంలోనూ సాయపడుతాయి. అయితే, అందాన్ని కాపాడటంలోనూ సబ్జా గింజలు ముందుంటాయి. చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయడంలో సబ్జా గింజలు సమర్థంగా పనిచేస్తాయి. వీటిలో సహజంగా ఉండే డీటాక్స్ గుణాలు.. చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటికి పంపిస్తాయి. దాంతో చర్మం కాంతిమంతంగా మారుతుంది. మొటిమలూ తగ్గుముఖం పడతాయి.

తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్‌తో నిండిన సబ్జా గింజలు.. ఆకలిని నియంత్రిస్తాయి. ఫలితంగా బరువు తగ్గడంలో సాయపడతాయి. సబ్జా గింజల్లో ఉండే యాంటి బయోటిక్, యాంటి ఫంగల్, యాంటి మైక్రోబియల్ లక్షణాలు.. చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇందుకు కారణమయ్యే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. సబ్జాలో ఉండే చర్మ స్థితిస్థాపక లక్షణాలు.. చర్మం త్వరగా కోలుకోవడానికి తోడ్పడతాయి.

చర్మానికే కాదు.. జుట్టుకూ సబ్జా గింజలు మంచి పోషణ అందిస్తాయి. వీటిలో అధికంగా లభించే విటమిన్ కె, బీటా కెరోటిన్, ఇతర ప్రొటీన్లు.. జుట్టు, కుదుళ్లు దృఢంగా ఉండేలా చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది.



# సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలంటే..

# ఈ ఆకుల జ్యూస్‌ను తీసుకోవాల్సిందే..!

ప్రతి ఏడాది లాగా కాకుండా ఈసారి కాస్త ముందుగానే వర్షాకాలం సీజన్ వచ్చింది. ప్రతి ఏడాది జూన్ 3వ వారంలో ఈ సీజన్ మొదలవుతుంది. కానీ మే నెల చివరి వారంలోనే అనూహ్యంగా నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. దీంతో వాతావరణం చల్లబడింది. వేసవి తాపం నుంచి ఉపశనం లభించింది. అయితే అంతా బాగానే ఉంటుంది కానీ సీజన్ మారినప్పుడు దగ్గు, జలుబు, జ్వరం అందరినీ ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఈ సీజన్‌లో దోమలు విజృంభిస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు కూడా ప్రబలుతుంటాయి. అయితే ఈ సీజన్ లో మన ఆరోగ్యం సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవాల్సి ఉంటుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే అందుకు బొప్పాయి ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి.

జీర్ణ సమస్యలకు..: బొప్పాయి ఆకుల పేరు చెప్పగానే అందరికీ డెంగీ జ్వరానికి సంబంధించిన ప్లేట్‌లెట్ల విషయమే గుర్తుకు వస్తుంది. డెంగీ వచ్చిన వారిలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుంది. దీంతో బొప్పాయి ఆకుల రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీంతో ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగి త్వరగా జ్వరం నుంచి కోలుకుంటారు. అయితే బొప్పాయి ఆకులు కేవలం ఇందుకే కాదు, ఇంకా అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల జ్యూస్‌లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. కనుక అజీర్తి ఉన్నవారు ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. తిన్న ఆహారం జీర్ణమై అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

షుగర్ తగ్గేందుకు..: జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవారు బొప్పాయి ఆకుల రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. మలబద్దకం ఉన్నవారికి కూడా ఈ ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల్లో పపైన్‌తోపాటు ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. అందువల్ల బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దద్దుర్లు ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయా సమస్యలను వెంటనే తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని పలువురు సైంటిస్టులు జంతువులపై చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది. బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. దీన్ని శరీరం సక్రమంగా వినియోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

రోగ నిరోధక శక్తికి..: బొప్పాయి ఆకుల్లో విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది.

ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. బొప్పాయి ఆకుల పేస్ట్‌ను జుట్టుకు నేరుగా అప్లై చేయవచ్చు.

దీంతో చుండ్రు, దురద, జుట్టు రాలడం తగ్గిపోతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బొప్పాయి ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే బొప్పాయి ఆకుల రసాన్ని రోజుకు 2 సార్లు, పావు టీస్పూన్ మోతాదులోనే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే అలర్జీలు వచ్చి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, విరేచనాలు అవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలర్జీలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను సేవించకూడదు.

# మేనికి.. పసుపు నూనె



ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలో ‘పసుపు’ ముందుంటుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన నూనె కూడా అందాన్ని అందలం ఎక్కిస్తుందని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. ముఖంపై మొటిమలు, మచ్చలకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధం చేయడంలో పసుపు నూనె సమర్థంగా పనిచేస్తుంది. ఫలితంగా మొటిమల బెడద తగ్గుతుంది. పసుపు నూనెలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి కావాల్సిన తేమను అందించి, పొడి చర్మం సమస్యను దూరం చేస్తాయి. ఇక ముఖంపై ముడతలు, గీతలను నివారించడం వల్ల మేనిఛాయ మరింత మెరుగవుతుంది.

పసుపు నూనెలో యాంటి మైక్రోబియల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే ‘కర్క్యుమిన్’ అనే సమ్మేళనం.. చర్మ సంబంధ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. మొటిమలు, తామర, సొరియాసిస్ వంటి చర్మ సమస్యలనూ తగ్గిస్తుంది. ముఖంపై ఏర్పడే కొన్ని రకాల మచ్చలనూ నివారిస్తుంది.

ఇందులోని యాంటి ఆక్సిడెంట్స్.. ఫ్రీరాడికల్స్‌ను సమతుల్యం చేస్తాయి. చర్మకణాలు దెబ్బతినకుండా కాపాడి.. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింప జేస్తాయి. చర్మంపై మడతలు, మచ్చల్ని దూరం చేస్తాయి. దాంతో.. చర్మం ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది.

# 1000 రోజుల్లో తెలంగాణ ప్రగతికి కొత్త బాట..

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 1000 రోజుల ప్రజాపాలనను విజయవంతం గా పూర్తి చేసుకుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్య రాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,ఈ 1000 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నా రు.కాంగ్రెస్ ప్రభుత్వం గత 32 నెలల్లో రైతుల కోసం రూ.1.68 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. హామీ మేరకు రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి 25 లక్షల రైతు కుటుంబాలకు రుణవిముక్తి కల్పించామని చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు విడుదల చేయగా, కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశా మని పేర్కొన్నారు. సన్న బియ్యం సాగును ప్రోత్సహిం చేందుకు క్వింటాలుకు రూ.500 బోనస్‌తో పాటు ఉచిత విద్యు త్, రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.యాసంగి సీజన్‌లో 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య త ఇస్తోందని కావ్య అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించడం తో ఇప్పటివరకు రూ.11 వేల కోట్ల ప్రయాణ వ్యయం ఆదా అయిందన్నారు. గృహజ్యోతి ద్వారా 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. మహి ళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.60 వేల కోట్ల రుణాలు అందించామని చెప్పారు. మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డిసిసి జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, సీనియర్ నేతలు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఎల్ఐసి 70 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

భారతీయ జీవిత బీమా సంస్థ 70 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎల్ఐసి బీమా వారోత్సవాలను అధికారులు, వికాసాధికారులు, ఏజెంట్స్, పాలసీదారులు జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు ఇంచార్జి మేనేజర్ అచ్యుత రావు, ఏఏఓ వేణు గోపాల్, వికాసాధికారులు బెజ్జాల హరి కిరణ్, అఖిల్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, ఏజెంటు మిత్రులు నరసింహా చారి, రవీందర్, బాపు మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ పార్లమెంట్ చట్టం ద్వారా 1956 లో 5 కోట్ల మూల ధనం తో ప్రారంభించారని ప్రస్తుతం సంస్థ 60 లక్షల కోట్ల సంపదతో కొనసాగుతుందని, మరియు దేశాభివృద్ధిలో సంస్థ పెద్దన్న పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. నిత్యం పాలసీ దారుల అవసరాలకు అనుగుణంగా కొత్త పాలసీలు, సాంకేతికతను కూడా అందుబాటులోకి తీసుకువచ్చి పాలసీదారులకు త్వరితగతిన సత్వర సేవలు అందిస్తున్నదని తెలిపారు. ఈ ఆవిర్భావ సమావేశములో ఏజెంట్ మిత్రులు సత్యనారాయణ, కిషన్ కుమార్, నాంపల్లి శ్రీనివాస్, దువాసి రవీందర్, బాపు, సత్తయ్య, ప్రభాకర్, రాంబాబు, శ్రీనివాస్, రాజిరెడ్డి, తిరుపతి, సిబ్బంది, పాలసీదారులు పాల్గొన్నారు. ఈ నెల 7 వ తేదీన బీమా వారోత్సవాల ముగింపు ఉంటుందని తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుంది..

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి... కేసీఆర్ భయం పట్టుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్రారంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది.రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ, పథకాల మీద రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది.కాళేశ్వరం ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం పంటలను ఎండ బెడుతుంది.రైతులను గోస పెడుతుంది.యూరియా అప్ ద్వారా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుంది. హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన ప్రజా క్షేత్రంలో పోరాడుతం.కాంగ్రెస్ ప్రభుత్వశీలో ఇచ్చుకో పుచ్చు కో పద్ధతిన అక్రమాలు చేస్తు న్నారు. ప్రభుత్వ మాటలకు చేసే పనులకు పొంతనలేదు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పోరాడు తుంటే అసహనంతో నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ డైవర్ట్ రాజకీయం చేస్తున్నారు. ఎన్నికల్లో అలవి కానీ హామీలు ఇచ్చి,అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో ప్రతి హామీ నెరవేరుస్తాం అని, బాండ్ పేపర్లు రాసి ఇచ్చి 1000 రోజులు అయిన కూడా హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం...కేసీఆర్ ను రాజీనామా చేయమనడం ద్వారా రేవంత్ రెడ్డికి ఉన్న అభద్రత భావాన్ని వ్యక్తం చేస్తున్నారు.ప్రతి నిమిషం కేసీఆర్ గురించి ఆలోచిస్తూ రేవంత్ రెడ్డి బయపడుతు న్నారు,మీ ప్రభుత్వ వైఫల్యం మీద క్షేత్ర స్థాయిలో పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దిశా నిర్దేశం మేరకే పార్టీ నాయకులు పని చేస్తున్నారు.. ఆరు గ్యారంటీల పేరుతో మహిళలను, యువత, నిరుద్యోగ, రైతులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.కేసీఆర్ మొదలు పెట్టిన రైతు బీమా ఎందుకు ఆగింది..? రైతు పక్షపాతి కేసీఆర్ ,ఈ కారణంతోనైన రైతు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతు బీమా పథకం ద్వారా 5 లక్షల రూపాయలు అందిస్తే ఆగస్టు 13న ముగిసిన ప్రీమియం రెన్యువల్ చేయకుండా కేసీఆర్ కి పేరు వస్తుంది అని రైతు బీమా పథకాన్ని ఆపాలనే కుట్ర చేస్తున్నాడు రేవంత్ రెడ్డి.కళ్యాణలక్ష్మి పథకం ఆపడానికి కుట్ర చేస్తుంది ఎవరు..? తులం బంగారం ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పలేక కల్యాణలక్ష్మి పథకం తొలగించాలని కుట్ర తో ప్రభుత్వమే కొంత మంది ద్వారా కోర్టులను ఆశ్రయిస్తు న్నారని అన్నారు.కాళేశ్వరం ద్వారా కేసీఆర్, సమయానికి నీళ్లు ఇచ్చి ఈ తెలంగాణను సస్యశ్యామలం చేశారు, కానీ ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరితంగా నీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెడుతుంది అన్నారు. ఈ సమయానికి మత్తల్లు దూకాల్సిన చెరువులు నీళ్ళు లేక వెల వెల బోతున్నాయి, నీళ్ళతో నిండుగా ఉండాల్సిన కాలువలు నీళ్ళు లేకుండా ఉన్నాయి.సకాలంలో ఇవ్వాల్సిన యూరియా ఇవ్వకుండా అప్ తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ అప్ ద్వారా రైతులు ఒక మండలం నుండి మరొక మండలం కి వెళ్లాల్సిన దుస్థితి వచ్చింది అని మండి పడ్డారు– ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతోంది. ఇచ్చుకో పుచ్చుకో పద్ధతిన ప్రజలను దగా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు.పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన అనుమతులు, శంకుస్థాపన చేసిన పనులకే ప్రారంభోత్స వాలు చేయడం తప్ప ఈ మూడు సంవత్స రాలలో పరకాల నియోజకవర్గ అభివృధి కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చేసింది శూన్యం అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు, రైతులు,మహిళలు నిరుద్యోగు లు, యువత పక్షాన ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని అన్నారు.

# మూడు దశాబ్దాల తర్వాత.. మళ్లీ ఒక్కచోట..

# సీకేఎం స్నేహబంధానికి చిరు నామాగా... పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

## యూకే నుంచి స్నేహం కోసం వచ్చిన సాంబమూర్తి..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

మూడు దశాబ్దాల కాలం... మారిన జీవితాలు... వేర్వేరు ప్రాంతాలు... అయినా చెక్కుచెదరని స్నేహం! వరంగల్‌లోని ప్రముఖ సీకేఎం డిగ్రీ కళాశాలలో 30 సంవత్స రాల క్రితం (1996– బీఎస్సీ –మ్యాథ్స్ ) కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు హనుమకొండలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. మూడు దశాబ్దాల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో సమ్మేళనం ఆద్యంతం సందడిగా, ఆప్యాయంగా సాగింది. చాలా సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, కళాశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పట్లో చేసిన చిలిపి పనులు, సరదా సంఘటనలు, తరగతి గదిలో జరిగిన ఆసక్తికర ఘటనలను గుర్తుచేసుకుంటూ నవ్వుల్లో మునిగిపోయారు. ఒకప్పుడు కలిసి తిరిగిన స్నేహితులు... నేడు ఎక్కడెక్కడో స్థిరపడినా తమ మధ్య ఉన్న అనుబంధం మాత్రం మారలేదని ఈ సమ్మేళనం మరోసారి చాటిచెప్పింది. స్నేహం కోసం.. యూకే నుంచి! ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంశం పూర్వ విద్యార్థి సాంబమూర్తి ప్రత్యేకంగా యూకే నుంచి రావడం. కేవలం స్నేహితులను కలుసుకునేందుకు, మూడు దశాబ్దాల నాటి జ్ఞాపకాలను మళ్లీ పంచుకునేందుకు ఆయన యూకే నుంచి హనుమకొండకు రావడం తోటి మిత్రుల్లో ఆనందాన్ని నింపింది.

సాంబమూర్తిని స్నేహితులు ఆప్యాయంగా పలకరించి, ఆయన రాకపై సంతోషం వ్యక్తం చేశారు.కాలం మారినా.. దూరాలు పెరిగినా.. స్నేహం మాత్రం చెరిగిపోదు" అన్న మాటలకు ఈ సమ్మేళనం నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. అప్పటి విద్యార్థి జీవితం నుంచి నేటి వరకు సాగిన తమ ప్రయాణా న్ని గుర్తుచేసుకుంటూ ఒకరి యోగక్షేమాలను మరొకరు తెలుసుకున్నారు. పాత మిత్రులంతా కలిసి ఫొటోలు దిగుతూ, సరదాగా గడుపుతూ తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.మూడు దశాబ్దాల తర్వాత కలిసిన స్నేహితుల ముఖాల్లో కనిపించిన ఆనందం.. గతాన్ని గుర్తుచేసుకున్న కళ్లలో మెరిసిన జ్ఞాపకాలు.. స్నేహబంధాన్ని మరోసారి సజీవం చేసిన ఆత్మీయ పలకరిం పులు.. ఈ సమ్మేళనాన్ని ఓ మధుర జ్ఞాపకంగా మార్చాయి. పూర్వ విద్యార్థులు సంజయ్, సమ్మయ్య, స్వామి, నారాయణరెడ్డి, సాంబమూర్తి, వెంకట్, శ్రీనివాస్, చంద్రయ్య, రాజు, రఘులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే డివైడర్లలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి




**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో ఘనంగా వనమహోత్సవంలో భాగంగా మంగళవారం నేషనల్ హైవే డివైడర్లలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మైలారపులింబాద్రి మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని నేషనల్ హైవే డివైడర్లలో మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడిందిహాహాపర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం మరియు పట్టణాన్ని పచ్చదనంతో కళకళలాడించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారుహాహాఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ బొడ్ల ఆనంద్ నాయకులు కిషోర్ లింగేశ్వం డి ఈ నాగేశ్వర్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ నాయక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పాల్గొన్నారు.


# భాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే మధూకర్




**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సింఘం శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ప్రమాదంలో గాయపడి, వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన మెరుగు రాజమౌళి మరియు రెడ్డిమల్ల కనకయ్య లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మరియు వార్డ్ సభ్యుడు రాగుల ప్రవీణ్ ప్రమాదంలో గాయడపగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారు... కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన గొనె కొమురమ్మ, ఊరడి స్వరూప, మహమ్మద్ నహిమా బేగం లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి మరియు అనారోగ్యంతో బాధపడుతున్నా తన్నీరు వెంకటేశం ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. కమాన్ పూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దీకొండ కొమురయ్య తల్లి మల్లమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన సంతాపం వ్యక్తం చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# అభివృద్ధి, పారిశుద్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్





**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని 7వ,8వ,9వ వార్డుల్లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి,పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం పరిశీలించారు. 8వ వార్డు పోచమ్మవాడలోని గురుకుల పాఠశాల సమీపంలో చేపడుతున్న నూతన డ్రైన్ల నిర్మాణ పనులను,అలాగే రావుల చెరువు కట్ట సుందరీకరణ పనులు,పారిశు ధ్య పనులను చైర్మన్ పరిశీలించారు.స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న డ్రైన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ సంబంధిత సిబ్బందికి సూచించారు.డ్రైన్ల నిర్మాణం పూర్తయితే మురుగునీరు నిల్వ ఉండకుండా,వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మరింత మెరుగుపడుతుందన్నారు.

అలాగే రావుల చెరువు కట్ట సుందరీకరణ పనులను పరిశీలిస్తూ,పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా,నిర్ణీత ప్రమాణాల మేరకు పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, నాయకులు జంబోజు సమ్మయ్య,స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రైతుల వ్యవసాయ అవసరాలకు సహకార సంఘం ద్వారా రుణాలు..

## రూ.31.80లక్ష ల విలువ గల చెక్కులు అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్




**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

రైతుల వ్యవసాయ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర రుణాలు మంజూరు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కార్యాలయంలో రుణాలు మంజూరైన రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య తో కలిసి రుణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్శవేన సంతోష్ కు రూ.7.80లక్షలు, మీసాల రవి, పర్శవేన బాలరాజు, నాగుల జగన్, అనవేన రాజేశ్వరి కి రూ.6లక్షల చొప్పున మంజూరు కాగా, చెక్కులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు రుణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com